GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

## విశాఖపట్నం

---

# గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ప్రారంభం

## దేశ వ్యాప్తంగా 48 కేంద్రాలలో ఏప్రిల్ 26 వరకు నిర్వహణ

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులలో ప్రవేశానికి గాను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్ట్ - 2018 దేశంలోని 48 పట్టణాలలో బుధవారం తేది: 11-04-2018 న ప్రారంభమైంది. విశాఖలోని గీతం ప్రాంగణంలో ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ఈ-పేపర్ ను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు బుదవారం ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. ఏప్రిల్ 26వ తేది వరకు జరిగే ఈ ప్రవేశ పరీక్షకు దాదాపు 80 వేల మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని వీరికి ఆన్‌లైన్ విధానంలో స్లాట్ బుకింగ్ ద్వారా హాల్‌టికెట్లు పంపిణీ చేశామని అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, కడప, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, తాడేపల్లిగూడేం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం లలో పరీక్షా కేంద్రాలను, తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రెండు గంటల కాలవ్యవధి గల ప్రవేశ పరీక్ష 400 మార్కులకు ఉంటుందని తప్పు సమాధానానికి ఒక మార్కును తీసివేయటం జరుగుతుందన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలను ఏప్రిల్ 30వ తేదిన ప్రకటిస్తామని, అనంతరం అడ్మిషన్ కౌన్సెలింగ్ తేదీలను తెలియజేస్తామన్నారు.

టాప్ ర్యాంకర్లకు ఉచిత విద్య:

గీతం ప్రవేశ పరీక్షలో మొదటి 10 ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 11 నుంచి 100 ర్యాంకు వరకు లభించిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందని వెల్లడించారు. గీతం ప్రవేశపరీక్షలో విద్యార్థులకు లభించిన ర్యాంక్ ఆధారంగా అడ్మిషన్లు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాల్లో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లోనూ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో ఆన్‌లైన్ విధానంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కర్ణాటక విద్యార్థులకు 25 శాతం సీట్లు బెంగళూరు కేంపస్‌లో ప్రతిభ ఆదారంగా భర్తి చేస్తామన్నారు.

కార్యక్రమంలో ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ మోహన్, సిఎస్ఇ విభాగం అధిపతి డాక్టర్ తమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తేది: 10-04-2018,
విశాఖపట్నం.

పత్రికా సంబంధాల అధికారి
గీతం విశ్వవిద్యాలయం